**ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రము నందలి వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులకు ముఖ్య మనవి.**

**మరియు**

**బయాలజీ ఉపాధ్యాయ మిత్రులకు విన్నపము.**

**అయ్యా !**

గతంలో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు ఎన్ని ఇబ్బందులు పడినారో మీకు తెలియనిది కాదు. గణిత ఉపాధ్యాయులు 24 పీరియడ్లతో ఉన్నా కూడా 31 పీరియడ్లను ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు బోధించియున్నారు. విద్యా హక్కు చట్టం ప్రకారం ఒక ఉపాధ్యాయుడు ఒక విషయానికి మాత్రమే బాధ్యత వహించాలి. కనుక ఇటీవల సవరించబడిన వర్క్ లోడ్ నందు గణిత విషయాన్ని గణిత ఉపాధ్యాయుడు మాత్రమే బోధించాలి. ఫిజికల్ సైన్స్‌ను ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు మాత్రమే బోధించాలి. వర్క్ లోడ్ అడ్జస్ట్ కొరకు ఫిజికల్ సైన్స్ టీచర్ కు 7 వతరగతి సైన్స్ కేటాయించబడినది. అయితే గణిత ఉపాధ్యాయులు 6, 7 తరగతుల గణితాన్ని ఫిజికల్ సైన్స్ వారే తీసుకోవాలి అంటున్నారు. ఇప్పటికీ చాలా పాఠశాలలో 8 పీరియడ్ల టైం టేబుల్ అమలు జరగడం లేదు. ఆయా ప్రధానోపాధ్యాయులు ఎందుకు అమలు చేయలేదు. పైగా ఉత్తర్వులు మార్పిస్తున్నాము. కోర్టుకెళతాం అని కొందరు గణిత మిత్రులు అంటూ టైం టేబుల్ అమలు చేయకుండా ప్రధానోపాధ్యాయులపై ఒత్తిడి తెస్తున్నారు. ఉత్తర్వులు వెలువడి నెల కావస్తున్నా అమలు చేయకపోవడం శోచనీయం. పైగా కొన్ని ఉపాధ్యా సంఘాలు గణితం లోడ్‌ను 7 కు తగ్గించడం శాస్త్రీయం కాదు. పైగా 50 మార్కుల పేపరుకు 6 పీరియడ్లా! అని గణిత టీచర్లకు ఉద్బోధ చేస్తున్నాయి. మీ సంఘాలు అన్ని విషయాలకు సంబంధించిన టీచర్ల సంఘాలా? లేదా గణిత ఉపాధ్యాయ సంఘాలా? ఆలోచించండి. శాస్త్రీయత గురించి ఆలోచిస్తే తెలుగుకు 5 , ఇంగ్లీషుకు 5, సోషల్ కు 5 పీరియడ్లు శాస్త్రీయమని భావించారా?! అలా కాకుంటే వారి విషయాన్ని కూడా మీరు చేపట్టాలి. ఇన్ని సంవత్సరాలుగా ఫిజికల్ సైన్స్‌కు 4 పీరియడ్లు ఏ రకంగా శాస్త్రీయం అని భావించినారు? ఫిజికల్ సైన్స్ టీచర్లు ఫిజికల్ సైన్స్ 12 పీరియడ్లు మరియు గణితం (వేరే విషయం) 16 పీరియడ్లు చెప్పడం శాస్త్రీయం అని ఎలా భావించారు? 6,7 గణితం తమది కాదంటున్న గణిత ఉపాధ్యాయులు గణిత సబ్జెక్ట్ కాంప్లెక్స్ నిర్వహణ చేస్తుంటే (6,7 గణితం బోధించనప్పటికీ), ఫిజికల్ సైన్స్ టీచర్లు జనరల్ సైన్స్ కాంప్లెక్స్ లకు హాజరైనపుడు (6,7 ల గణితం చెబుతూ మరియు సైన్స్ బోధించనప్పటికీ) ఆ అశాస్త్రీయత కనబడలేదా? 50 మార్కుల పేపరుకు 6 పీరియడ్లు ఎందుకు? అన్నపుడు శాస్త్రీయత ఎక్కడ? అలా కాకుంటే వంద మార్కుల హిందీ విషయానికి 4 పీరియడ్లు మాత్రమే ఎందుకు కేటాయించారు. ఏది శాస్త్రీయత? వారికి కూడా 8 ఇవ్వమని కోరవచ్చు కదా! 50 మార్కుల ఫిజికల్ సైన్స్‌పుస్తకాన్ని గణితంతో సమానంగా అంత పెద్దగా ఎందుకు చేశారు? దానిని తెలుగు పుస్తకంలాగా చేయవచ్చు కదా! ప్రాధాన్యత దేనికి ఇవ్వాలీ అనేదే ముఖ్యం. గణిత ఉపాధ్యాయుల గురించే ఎందుకు చర్చించాల్సి వస్తుందంటే....ఈ వారు ఇలా ఫీలవుతున్నారు.....

31/07/2015, 22:00

1. వారానికి 8 periods ఉంటేనే సిలబస్ పూర్తి కావడం కష్టం మరి 7 periods తో సాధ్యమా?

2.అదనంగా 6,7 తరగతులు

3.rte లో కూడా లేని rules

4. 1947 నుండి లేని rules

5. విద్యాశాఖ డైరెక్టర్ విదేశీ పర్యటనలో ఉంటే ఉత్తర్వులు ఎలా సిద్ధం అయ్యాయి. ఎవరికి లాభం?

6.సరే అదనంగా మరో sa maths అయినా sanction అవుతుందా అంటే అదీ లేదు.

7. 50+50 మార్కులకు ఇద్దరు.100 మార్కులకు ఒక్కరే. ఇది న్యాయమా?

8.నా పాఠశాల లో ఆ పరిస్థితి లేదని అనకోకండి ఉద్యమానికి సిద్దం కండి. మీ ప్రాంత maths teachrs meeting తో కార్యాచరణ రూపొందించుకోండి.

హక్కులను కాపాడుకొండి.

**ఈ సమాచారము ఒక వాట్స్ ఆప్ గ్రూప్ నందు పంపబడినది. ఇలాంటివి ఎన్నో............**

అయ్యా ! గణిత టీచర్లకు మేము విరోధులము కాము. విరోధమంతా గణితమే. విద్యాహక్కు చట్టం ప్రకారం ఒక విషయం ఒక ఉపాధ్యాయుడే చెప్పాలి. కనుక దాని ప్రకారం ఇన్నాళ్ళ ఫిజికల్ సైన్స్ టీచర్ల బాధలు తొలగినాయి. మాకు ఎవరి మీద ద్వేషం లేదు. అయితే ఈ విషయాన్ని నాన్చి ఇంకా అమలు కాకుండా చేస్తే నిజంగా విరోధం వారే సృష్టించినట్లు అవుతుంది. ముందు ఉత్తర్వులను అందరూ పాటించమనండి. తర్వాత కోర్టు ప్రయత్నాలు, మార్పిడులు ఎలాగైతే అలాగే. ప్రభుత్వ ఉత్తర్వులను ధిక్కరించడం ఎవరికి సాధ్యం? పాటించాల్సిందే.

అయితే వారిని న్యాయమైన కోరికలు కోరమనండి. 6,7 గణితంఫిజికల్ సైన్స్ టీచర్లు చెప్పాలి,వారికి గణిత మెథడాలజీ ఉంది .... 50 మార్కుల పేపరే కదా! ఇలాంటివి కాదు. అది విద్యా హక్కు చట్టమునకు విరుద్ధం. వాళ్ళ వర్క్ లోడ్ పెంచమనండి. మరో గణిత ఉపాధ్యాయ పోస్టును కేటాయించమని కోరమనండి. కేటాయిస్తారా! అప్పటి దాకా చెప్పాలా! .... అంటే అది తర్వాత సంగతి. మేము అందుకు సర్వదా గణిత మిత్రులకు సహకరిస్తాం.మరో గణిత పోస్టును కేటాయించమని అందరం కోరదాం. లేదా ఫిజికల్ సైన్స్ టీచర్‌ను కేవలం 8, 9, 10 ఫిజికల్ సైన్స్ కు కేటాయించి, అదనంగా ఉన్న వారిని వారి ఇచ్ఛానుసారం గణితం కన్వర్షన్ చేయించే ఏర్పాటు ఉంటే ఇంకా మంచిది. అంతేగానీ ఫిజికల్ సైన్స్ టీచర్లు 6, 7 గణితం చెప్పాలనడం మంచి పద్ధతి కాదు. అవసరమున్న చోట వారు సోషల్ స్టడీస్ కూడా చెబుతున్నారని గమనించాలి.

గతంలో పాత సిలబస్ కొత్తగా మారినపుడు ఉపాధ్యాయ సంఘాల వారు ఎంతగానో కృషి చేసి చాలా పెద్ద పరిమాణంలో ఉన్న పదవ తరగతి ఫిజికల్ సైన్సెస్ పాఠ్య పుస్తకాన్ని బరువు తగ్గించుటలో ముఖ్య పాత్ర పోషించినారు. ప్రస్తుతం మారిన సి.సి.ఇ. విద్యా విధానంలో పదవ తరగతి ఫిజికల్ సైన్స్ పాఠ్య పుస్తకం అద్భుతంగా వ్రాయబడినప్పటికీ ఆచరణలో ఎదురయ్యే ఇబ్బందులను మీ దృష్టికి తీసికొని వస్తున్నాము. మేము ఏ సబ్జెక్ట్ టీచర్లకు విరోధులము కాము. మాకున్న ఇబ్బందులను తెలియజేసుకొనుటలో ఎవరినైనా నొప్పించియున్న యెడల మంచి మనసుతో మన్నించగలరని కోరుతున్నాము.

**బయాలజీ ఉపాధ్యాయ మిత్రులారా !**

**ప్రస్తుతం ల్యాబ్ పీరియడ్‌ను రెండు వారాల కొకసారి కేటాయించారు. అనగా ఒక వారం ఫిజికల్ సైన్స్ ల్యాబ్ అయితే మరో వారం బయాలజీ ల్యాబ్ అని అర్థం. అయితే పీరియడ్లలో ఇది అర పీరియడ్ క్రింద చూపడం జరిగినది. అలా అయితే 40 మంది లేదా 50 మంది విద్యార్థులకు ఒకేసారి ప్రయోగం చేయించడం ఎలా సాధ్యపడుతుంది. కనుక ల్యాబ్ పీరియడ్‌ను ప్రతివారం ఒకటి కేటాయించాలి. అపుడు ఇద్దరు టీచర్లకు ఒకే రోజు ఒకే పీరియడ్‌లో ల్యాబ్ పీరియడ్ వేయాలి. అపుడు సగమంది విద్యార్థులు ఫిజికల్ సైన్స్ ప్రయోగాలు చేస్తే, మరో సగం మంది బయాలజీ ప్రయోగాలు చేయడానికి వీలుపడుతుంది. రెండు వారాలలో తరగతి అంతా ప్రయోగం చేయడం పూర్తి అవుతుంది. ప్రయోగాలు చేయించడం ఎంత కష్టమో తమకు తెలియనిది కాదు.కనుక ల్యాబ్ పీరియడ్‌ను తప్పని సరిగా వారానికి ఒకటి చొప్పున కేటాయించాలని మనవి చేసుకొనుచున్నాము.**

**ఈ విషయంలో బయాలజీ మిత్రులు తప్పనిసరిగా స్పందించాల్సిన అవసరం ఉన్నది.**

**ఫిజికల్ సైన్స్ మరియు బయాలజీ విషయాలు 50 మార్కుల పుస్తకాలుగానే కొందరికి అగుపిస్తున్నాయి. సైన్స్ ప్రాధాన్యత కనబడడం లేదు. ఆ ప్రాధాన్యత కనబడాలంటే బయాలజీ కూడా 5 పీరియడ్లు దానితో పాటుగా ఒక ల్యాబ్ పీరియడ్ వేసి మొత్తం 6 పీరియడ్లు చేయడం కోసం కృషి చేయాలి. అపుడే మన సబ్జెక్టులు అసలు సబ్జెక్టుల లాగా కనిపిస్తాయి. విద్యా హక్కు చట్టం ప్రకారం ఫిజికల్ సైన్స్ టీచర్లపై గణితం రుద్దడం వీలవదు. అయితే చట్టం ప్రకారం కాకుండా బలవంతంగా గణితం ఆపాదించేలా మార్పు తీసుకుని వస్తే 6, 7 రెండు తరగతుల సైన్స్ మీకే చెందుతుంది. ఈ విషయాన్ని ఆలోచించి 8, 9, పది తరగతులకు 6 పీరియడ్లు వేసేలా మరియు 6, 7 తరగతులలో సైన్స్ ప్రాధాన్యతను పెంచి ఫిజికల్ సైన్స్ మరియు బయాలజీ ప్రత్యేక పుస్తకాలుగా తెప్పించేలా ప్రయత్నిస్తే అందరికీ మేలుగా ఉంటుందని అభిప్రాయ పడుతున్నాము. వీలైతే పదవ తరగతిలో 7 పేపర్లతో ఎగ్జామ్స్ నిర్వహణపై చర్చించండి. మీకు న్యాయమని తోచిన రీతిలో ఆలోచించాలని మనవి చేసుకొనుచున్నాను.**

వీటిని పరిశీలించి ఫిజికల్ సైన్స్ మరియు బయాలజీ బోధనకు 5 పీరియడ్లు ఉన్నాయి. ఐతే ప్రయోగశాల పీరియడ్‌ను వారానికి ఒకటి చొప్పున కేటాయించే అంశంలో ప్రభుత్వం పై ఒత్తిడిని తీసుకొనివచ్చి, దానిని సాధించుటలో మాకు గొప్ప సహాయ సహకారాలు అందజేయగలరని కోరుచున్నాము.

దయచేసి అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఈ విషయం పట్ల శ్రద్ధ వహించి విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడగలరని మనవి చేసుకొనుచున్నాము.

ధన్యవాదములు.

ఇట్లు

భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు.